ఒంటిపూట...

కనిపెట్టు

ఓ కంట..!

వేసవిలో పిల్లలపై

జాగ్రత్తలు అవసరం 2 లో




# మనం

## కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

సోమవారం | 17 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 4


# విచ్చలవిడిగా మట్టి తవ్వకాలు

### సెలవు దినాల్లో మరింత రెచ్చిపోతున్న మాఫియా

### చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం



వెల్గటూర్,ఏప్రిల్ 16(మనం న్యూస్): అనుమతులు లేవు అడిగేటోళ్లు లేరు ఇంకేముంది మట్టి మాఫియా గుట్టలను తవ్వేస్తున్నారు.అక్రమార్కులు జేబులు నింపుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. అక్రమార్కులకు మట్టి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు గా విలసిల్లుతోంది.మండల కేంద్రంలోని జొన్నలు రాశి గుట్ట ను ఆసాంతం మట్టి మాఫియా మింగుతోంది.జెసిబీ లతో లోతుగా తవ్వడం తో పక్కనే ఉన్న బాలుర వసతి గృహానికి ప్రమాదం పొంచి వుందని గ్రామస్థులు తెలిపారు. మండల కేంద్రం తో పాటు గుల్ల కోట, కొత్త పేట దస్తగిరి గుట్ట,సూరారం గుట్టలు, మారేడు పల్లి, ముంజం పల్లి, గొడిసెల పేట గ్రామాలలో ఉన్న గుట్టలను సైతం మట్టి మాఫియా వదలడం లేదు.అధికారుల కు సమచారం అందించినా తనిఖీల అనంతరం షరా మామూలే అన్న రీతిలో మట్టి మాఫియా వ్యవహరిస్తుంది.సెలవు దినాల్లో మరింత రెచ్చిపోతున్న మాఫియాసెలవు రోజుల్లో మట్టి మాఫియా మరింత రెచ్చిపోతుంది.ఉదయం, రాత్రి వేళల్లో అక్రమంగా జేసీబీల సాయంతో మట్టి తవ్వకాలు చేపట్టి ట్రాక్టర్ ల ద్వారా తరలిస్తున్నారు. మండల కేంద్రం లో నిఘా నేత్రాలు మరమ్మత్తులకు గురవడం,మట్టి మాఫియా కు మరింత కలిసి వచ్చే అంశంమారడంతో, గ్రామాల్లో ట్రాక్టర్ల ద్వారా అధిక లోడ్ తో వేగంగా వెలుతుండడం తో గ్రామస్తులు ప్రమాదాలు జరుగుతాయని బెంబేలు ఎత్తుతున్నారు.మండల కేంద్రంలో నిఘా నేత్రాలు ఉన్నా అవి పనిచేయడం లేదని గ్రామస్థులు తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు, ప్రమాదాల దొంగతనాలను గుర్తించే మూడో నేత్రం గా పిలిచే నిఘా నేత్రాలను పంచాయతీ పాలక వర్గం పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటో అని గ్రామస్థులు చర్చించుకుంటున్నారు.నిరాటంకంగా కొనసాగుతున్న మట్టి మాఫియా వెనుక బడా నాయకుల హస్తం ఉందనేది బహిరంగ రహస్యం అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎన్ని సార్లు అధికారుల తనిఖీ లు నిర్వహించినా షరా మామూలే అన్న రీతిలో మట్టి మాఫియా ఉందనీ మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.గుట్టల నుండి మట్టి తవ్వకాలకు రెవెన్యూశాఖ అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. ఇచ్చిన అనుమతి మేరకు మైనింగ్ శాఖకు పన్ను చెల్లించాలి. క్యూబిక్ 42 రూపాయల చొప్పున చెల్లించాకే మట్టి తవ్వకాలు జరపాలి. ముందుగా తవ్వకాలకు సంబంధించి ఈ రెండు శాఖల నుంచి అనుమతులు పొందాలి. ఈ నిబంధనలేవీ ఇక్కడ అమలు చేసిన దాఖలాలు లేవు. రాజకీయ పలుకుబడి తో అక్రమార్కులు ఇష్టానుసారంగా ఎప్పుడు అవసరమైతే అప్పుడు గుట్టలను తవ్వేస్తున్నారు. పెద్ద ఎత్తున ప్రకృతి సంపదను కొల్లగొడున్నా అధికారులు అడపా దడపా తనిఖీ లతో సరిపెడుతున్నారు.ఇప్పటికైనా మట్టి మాఫియా పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## తెలంగాణ మునిసిపల్ కార్పొరేటర్ల బాధితుల సంఘం

కరీంనగర్ కలెక్టరేట్, ఏప్రిల్16 (మనంన్యూస్)త్వరలో తెలంగాణ మునిసిపల్ కార్పొరేటర్ల బాధితుల సంఘం బాధితులతో కలిసి ఏర్పాటు చేయనున్నట్లు తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు బండి శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు .ఈ సందర్భంగా బండి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 129 మునిసిపాలిటీలు మరియు 13 మునిసిపల్ కార్పొరేషన్లు ఉన్నాయని ,ఆయా మునిసిపాలిటీ లలో ప్రజలు డైరెక్ట్ గా ఇంటి పర్మిషన్లకు గానీ ,ఇతర పనులకు గానీ దరఖాస్తులు చేస్తే ఆయా వార్డులలో ,డివిజన్లలో గెలుపొంది ప్రాతినిధ్యం వహిస్తున్న కొంతమంది కౌన్సిలర్లు , కార్పొరేటర్లు అడ్డుకుంటూ ఆమ్యామ్యాలు లేనిదే వారి ఫైళ్లకు మోక్షం ఇవ్వకుండా ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్న సంఘటనలు తమ దృష్టికి వస్తున్నాయనితెలిపారు. బాధితులందరితో కలిసి తెలంగాణ మునిసిపల్ కార్పొరేటర్ల బాధితుల సంఘం ఏర్పాటు చేయనున్నామని ,త్వరలో తెలంగాణ రాష్ట్రములో 129 మునిసిపాలిటీలు మరియు 13 మునిసిపల్ కార్పొరేషన్లలో బాధితులతో కలిసి నగర ,జిల్లా ,రాష్ట్ర కమిటీలు వేయనున్నామని సామాజిక కార్యకర్త ,తెలంగాణ ఉద్యమకారుడు బండి శ్రీనివాస్ తెలిపారు .

## బిఆర్ఎస్ ఇంటి పార్టీ కాంగ్రెస్, బీజేపీలు ఢిల్లీ పార్టీలు

### అభివృద్ధి సంక్షేమం చూసి పార్టీలో చేరుతున్నారు

### మంత్రి గంగుల కమలాకర్

### బి ఆర్ ఎస్ లో చేసిన సర్పంచ్, మాజీ సర్పంచ్‌లు

కరీంనగర్‌బ్యూరో,ఏప్రిల్16( మనంన్యూస్) తెలంగాణ ప్రజలను కాపాడే ఏకైక పార్టీ బిఆర్ ఎస్ పార్టీ కెసిఆర్ ప్రభుత్వం అని బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు గంగుల కమలాకర్ అన్నారు. ఆదివారం మీ సేవా కార్యాలయంలో కొత్తపల్లి మండలం నాగుల మల్యాల,కమాన్ పూర్, మల్కాపూర్ గ్రామాలకు చెందిన సర్పంచ్, మాజీ సర్పంచ్ లు పలువురు వార్డు మెంబర్లతో పాటు 200మంది మంత్రి గంగుల కమలాకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి మంత్రి గంగులకమలాకర్ సాదరంగా ఆహ్వానించారు. టిఆర్ఎస్ పార్టీ పార్టీలో చేరిన వారికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ బిజెపి కాంగ్రెస్ పార్టీలకు తెలంగాణ ప్రజలు అవసరం లేదని ఢిల్లీ పార్టీ పెద్దల కను సన్నల్లో వారు పనిచేస్తున్నారని అన్నారు.తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చే ఏకైక పార్టీ బిఆర్ఎస్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాసారం శ్రీనివాస్ ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ జడ్పిటిసి పిట్టల కరుణ రవీందర్ నాగుల మల్యాల ఎంపిటిసి కొమ్ము హేమలత రవీందర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డి మధు కమాన్పూర్ సర్పంచ్ జింక సంపత్ , మల్కాపూర్ సర్పంచ్ గుట్ట జ్యోతి పోచయ్య,గంగాధర లక్ష్మయ్య మాతంగి రవి గంగాధర చందు తదితరులు పాల్గొన్నారు.



# ఒంటిపూట... కనిపెట్టు ఓ కంట..!

### -వేసవిలో పిల్లలపై జాగ్రత్తలు అవసరం

చిగురుమామిడి, ఏప్రిల్ 16-మనం న్యూస్ : వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా ఏటా మార్చి 15 నుంచి పాఠశాలలకు ఒంటి పూట తరగతులు నిర్వహిస్తున్నారు.ఈ నెల 24 వరకు పాఠశాలలు కొనసాగనున్నాయి. ఇప్పటికే పదో తరగతి పరీక్షలు పూర్తవగా ఒకటి నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు ఈ నెల 25 నుంచి వేసవి సెలవులు ప్రకటించనున్నారు. ఉదయం 8 నుంచి మద్యాహ్నం 12.30 గంటల వరకు ఒంటి పూట తరగతులు కొనసాగిస్తున్నారు. ఆ తరువాత విద్యార్థులు ఇళ్లకు వెళ్లిపోతున్నారు. అప్పటి నుంచి తల్లిదండ్రులకు సమస్యలు ఎదురవుతున్నాయి. మధ్యాహ్నం వేళ ఎండలోనే పిల్లలు ఆటలాడేందుకు బయటకు వెళ్తుంటారు. తల్లిదండ్రులు ఎంత వారించినా ఇంటి పట్టున ఉండేందుకు సముఖత చూపరు. ఇంట్లో చెప్పకుండానే స్నేహితులతో కలిసి సరదా కోసం బయటకు వెళ్లి ప్రమాదాల ఆరిన పడుతుంటారు. ఒక్కోసారి ఆనందం వెంటే విషాదం పొంచి ఉంటుందన్న విషయాన్ని తల్లిదండ్రులు గ్రహించాల్సిన అవసరం ఉంది. గతంలో చాలా సందర్భాల్లో చెరువులు, బావుల్లో ఈతకు వెళ్లిన విద్యార్థులు మృత్యువాత పడిన ఘటనలున్నాయి. ఒంటిపూట బడులనేవి పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఇచ్చిన వెసులుబాటని తల్లిదండ్రులు గ్రహించి అప్రమత్తంగా ఉండాలి.

పుస్తక పఠనంతో విజ్ఞానం...

విద్యార్థులు మధ్యాహ్నం పాఠశాల నుంచి ఇంటికి రాగానే తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పుస్తక పఠనం అలవాటు చేస్తే ప్రమాదాలను నివారించడంతో పాటు వారిలో విజ్ఞానాన్ని పెంపొందించేందుకు అవకాశం ఉంటుంది. జాతీయ నాయకుల స్ఫూర్తి గాధలు, నీతి కథలు చదివేలా ప్రోత్సహించాలి. సెల్‌ఫోన్ వినియోగంప ఎక్కువ ఆసక్తి చూపకుండా శ్రద్ధ తీసుకోవాలి. పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకుంటే పిల్లలు బయటకు వెళ్లి ప్రమాదాల భారిన పడే అవకాశం ఉండదు. అవసరమైతే కొద్దీ సేపు నీడ పట్టున ఆడుకునే ఆటలకు ప్రాధాన్యం ఇచ్చేలా చూసుకోవాలి. చదరంగం, క్యారమ్స్ తదితర ఆటలు ఆడేలా ప్రోత్సహించాలి.

**ఈతపై పిల్లల ఆసక్తి...**

వేసవిలో పిల్లలు సరదాగా ఈతకు వెళ్లేందుకు ఆసక్తి చూపుతారు. గ్రామీణ ప్రాంతాల్లోని చెరువులు, కుంటలు బావుల్లో ఈత కొడుతుంటారు. సరదా మాటూన ప్రమాదం పొంచి ఉందనే విషం గ్రహించాలి. ఈత నేర్చుకునేందుకు చిన్నారులు చెరువులు, కుంటలు, బావుల్లో లోతును పట్టించుకోకుండా వాటిలో దిగుతుంటారు. తీరా దిగాక లోతు అదికంగా ఉండటం, అందులో మట్టి పేరుకుపోయి ఉండటం తదితర కారణాల వల్ల చిన్నారులు ప్రమాదానికి గురయ్యే అవకాశాలు అధికంగా ఉన్నాయి. తల్లిదండ్రుల పర్యవేక్షణలోనే పిల్లలకు ఈత నేర్పించడం మంచిది.



ఇవీ చేయకూడదు... గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని చెరువులు, కుంటలు, బావుల్లో పెద్దవాళ్ల తోడు లేకుంఆడ ఈతకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ద్విచక్ర వాహనాలు, సైకిళ్లపై మోజుతో ఇంట్లో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు చెప్పకుడా రోడ్లపైకి వెళ్తే ప్రమాదాల భారిన పడే అవకాశం ఉంది. పాఠశాలల నుంచి రాగానే కొందరు పిల్లలు సమయం దొరికిందని ఎండలో ఆటలాడు తుంటారు. దీంతో వడదెబ్బకు గురై ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది.

జాగ్రత్తలు తీసుకోవాలి....

ఒంటిపూట తరగతులు ముగియగానే మధ్యాహ్నం సమయంలో పిల్లలను సాధ్యమైనంత వరకు బయటకు పంపకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ సమయంలో వీలును బట్టి తల్లిదండ్రులు, ఇతర కుటుం స్యులు పిల్లలతో గడిపేందుకు అధిక సమయం కేటాయించాలి. ఇంటి వద్ద ఉన్న సమయంలో విద్యార్థులు హోం వర్క్ చేయడంలో సహకరిస్తూ ప్రోత్సహిస్తే మరింత ఉత్సాహంగా ఇంట్లోనే ఉండేందుకు ఆసక్తి చూపుతారు.

## పరమత సహనం ఎంతో గొప్పది

### ముత్తంగి దివ్యవాక్కు చర్చి ప్రహరీ గోడ నిర్మాణానికి20 లక్షల రూపాయల విరాళం

### సాయిబాబా దేవాలయం వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్చెరు , ఏప్రిల్ , న్యూస్ః కులం, మతం తేడా లేకుండా అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు మండలం ముత్తంగి గ్రామ పరిధిలోని దివ్యభారపు కేంద్రం చర్చిలో 20 లక్షల రూపాయల సొంత నిధులతో నిర్మించిన ప్రహరీ గోడను ఆయన ప్రారంభించారు. అన్ని మతాల సారాంశం ఒక్కటేనని ప్రతి ఒక్కరూ పరమత సహనాన్ని పాటించాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులోని చర్చి అభివృద్ధి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పటాన్చెరు మండలం ఘనపూర్ గ్రామంలోని శ్రీ సాయిబాబా దేవాలయం వార్షికోత్సవ కార్యక్రమంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, ముత్తంగి గ్రామ సర్పంచ్ ఉపేందర్, ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, రామచంద్రాపురం కార్పోరేటర్ పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు


మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

కావలెను

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

కరీంనగర్ జిల్లా : కరీంనగర్ క్రైమ్, గంగాధర, గన్నేరువరం, మానకొండూర్ రూరల్.
జగిత్యాల జిల్లా : జగిత్యాల టౌన్, జగిత్యాల రూరల్, ఎడ్యూకేషన్, దరూర్ క్యాంపు, మేడిపల్లి, ఇబ్రహీంపట్నం, కథలాపూర్, సారంగాపూర్, గొల్లపల్లి, మల్యాల, ఎండపల్లి,
రాజన్న సిరిసిల్ల జిల్లా : సిరిసిల్ల క్రైమ్, సిరిసిల్ల ఆర్.సి., రుద్రంగి, చందుర్తి, వేములవాడ టౌన్, వేములవాడ రూరల్, వేములవాడ ఆర్.సి., ముస్తాబాద్.
పెద్దపల్లి జిల్లా : పెద్దపల్లి / ఆర్.సి., టౌన్, రూరల్, రామగుండం, కోల్‌సిటి, జూలపల్లి, ఓదెల, పాలకుర్తి, అంతర్గాం, 8ఇన్ క్లైయిన్ కాలని, బసంత్‌నగర్.

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
ఇ.నెం. 1-6-169, మమత థియేటర్ ప్రక్కన, కలెక్టరేట్ రోడ్, భగత్‌నగర్, కరీంనగర్.

కె. తిరుపతి రెడ్డి
బ్యూరో ఇంచార్జ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా
సెల్ : 83339 98076

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



జగిత్యాల ఏప్రిల్ 16( మనం న్యూస్) జగిత్యాల జిల్లా రాయికల్ మండల తాట్ల వాయి,అలియా నాయక్ తండా, కట్కా పూర్,వస్తా పూర్ గ్రామాలలో సేర్ప్ అధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జగిత్యాల ఆదివారం ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఆయన వెంట ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్, జెడ్పీటీసీ అశ్విని,మండల పార్టీ అధ్యక్షులు కొల శ్రీనివాస్,వైస్ ఎంపీపీ మహేశ్వర రావు,రాష్ట్ర వడ్డెర సంఘంఅధ్యక్షులు వల్లెపు మొగిలి,కల్లేడపిఎసిఎస్ ఛైర్మెన్ సందీప్ రావు,సర్పంచుల ఫోరం శ్రీనివాస్,యూత్ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్,సర్పంచులు,ఉప సర్పంచులు,చక్రవర్తి, నాయ కులు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## 36వ డివిజన్‌లో జోగు కార్యక్రమం

కరీంనగర్,ఏప్రిల్16 (మనంన్యూస్): రేణుకదేవి ఎల్లమ్మ తల్లి బోనాల జాతర ఈ నెల 25న నిర్వహిస్తుండగా దీనికి సంబంధించి నగరంలో గౌడ కుటుంబాల నుంచి జోగు కార్యక్రమం ఈ నెల 6 నుంచి ప్రారంభం అయ్యింది. దీనిలో భాగంగా ఆదివారం స్థానిక మంకమ్మతో టలోని 36వ డివిజన్ కార్పొరేటర్ గుగ్గిళ్ళ జయశ్రీ శ్రీనివాస్ నివాసంలో జోగు కార్యక్రమం చేపట్టారు. దీనిలో భాగంగా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపు తీసుకువచ్చి ఒడిబియ్యం పోసి పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ ఈ నెల 25న నిర్వహించే బోనాల జాతరకు గౌడ సోదరులు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయ వంతం చేయాలని కార్పొరేటర్ జయశ్రీ శ్రీనివాస్ కోరారు. ఈకార్య క్రమంలో యాగండ్ల రవికుమార్ గౌడ్ నాగుల కిరణ్ గౌడ్ పొన్నం మధు గౌడ్ శ్యామ్ గౌడ్ తిరుపతి గౌడ్ రమేష్ గౌడ్ జాగీర్ రమ మహేందర్ తది తరులు పాల్గొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు మంకమ్మతోట, రాంనగర్ ప్రాంతాల్లో జోగు కార్యక్రమంలో గౌడ కుటుంబ సభ్యులందరికి ఇంటింటికి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు కొనసాగింది.

## ఇఫ్తార్ విందులు స్నేహ సంబంధాలను పెంపొందిస్తాయి

### ఇఫ్తార్ విందులో పాల్గొన్న కొమటిరెడ్డి నరేందర్ రెడ్డి



కరీంనగర్, ఏప్రిల్16( మనంన్యూస్)కరీంనగర్ రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎస్ ఎస్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో నెల రోజుల పాటు కఠోర మైన ఉపవాస దీక్షలు పాటించి, నెల రోజులు ఖురాన్ పారాయణం, తరవీహ్ నమాజ్ క్రమం తప్పకుండా ఆచరించి పుణ్య ఫలాలు పొందడం గొప్ప ధార్మిక సంకల్పమని కొనియాడారు. మనిషి జీవితంలో సంపాదన, డబ్బు కంటే ఆధ్యాత్మిక చింతనే ముఖ్యమన్నారు. ఇఫ్తార్ అనంతరం అసోసియేషన్ అధ్యక్షుడు పర్వేజ్ షా ఖాన్ నరేందర్ రెడ్డిని శాలువా కప్పి సన్మానించారు,ఈ కార్యక్రమంలో మసూమ్ ఖాన్,అయుబ్ ఖాన్,అష్రఫ్, యూసఫ్,షేహెన్షా,నదీమ్, జాఫర్,అష్రఫ్ ఖురేషి తదితరులు పాల్గొన్నారు.

# ఆదానీ,అంబానీలకు అమ్ముడుపోయిన బిజెపి సర్కార్

### కార్పొరేట్,పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్న మోడీ

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



కరీంనగర్ కలెక్టరేట్, ఏప్రిల్16(మనంన్యూస్): బీజేపీ కో హఠావో దేశ్ కో బచావో అనే నినాదంతో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇంటింటికి సిపిఐ, పల్లెకు సీపీఐ, ప్రజల వద్దకు సిపిఐ అనే కార్యక్రమంలో భాగంగా ఆదివారం కరీంనగర్,సిద్దిపేట,రాజన్న సిరిసిల్ల, జగిత్యాల,పెద్దపల్లి జిల్లాలకు సంబంధించిన ప్రజా చైతన్య యాత్ర ప్రారంభానికి ముందు నగరంలోని కోర్టు చౌరస్తా వద్ద గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి అలాగే ఆయనతో పాటు ఐదు జిల్లాలకు సంబంధించిన జిల్లా సిపిఐ కార్యదర్శులు మర్రి వెంకటస్వామి, మంద పవన్,గుంటి వేణు,తాండ్ర సదానందం,వెన్న సురేష్ లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం కోర్టు చౌరస్తా నుండి గీతా భవన్, బస్టాండ్,వన్ టౌన్ పోలీస్ స్టేషన్ మీదుగా కూరగాయల మార్కెట్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు .ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుమాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదం పెట్రేగిపోతుందని,మతవిద్వేషాలు రెచ్చగొడుతూ కులాల మధ్య చిచ్చుపెట్టేందుకు కుట్ర పడుతుందని, రాముడు ఒక్క బీజేపీకే దేవుడిగా ఒక వర్గానికి పరిమితం చేయాలని చూడడంసిగ్గుచేటని, రాముడు అందరి వాడని ఆ విషయాన్ని బీజేపీ నాయకులు గుర్తుంచుకోవాలని హితువుపలికారు. కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ ఈ జిల్లాకు ఏం అభివృద్ధి చేసాడో ప్రజలకు వివరించాలన్నారు.కేంద్రం నుండి ఎన్ని నిధులు తెలంగాణ రాష్ట్రానికి తీసుకువచ్చి అభివృద్ధి చేశాడో చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రజా చైతన్య యాత్రకు నాయకత్వం వహిస్తున్న సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూదేశంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న మోసాలను కుట్రలను లక్షలాది మంది ప్రజలకు వివరించడానికి రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రచార యాత్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, దేశ సంపదనంతా కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పగిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని నిలదీయడం కోసం గ్రామాల్లో ప్రజలకు వివరించడం కోసం యాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ బి.ఎస్. ఎన్. ఎల్, రైల్వే,సింగరేణి సంస్థలను ప్రైవేట్ పరం చేయడాన్ని ప్రజలు వ్యతిరేకించాలని అలాగే రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ ఒకేసారి చేయాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ ప్రారంభ బహిరంగ సభలో కరీంనగర్ సిద్దిపేట రాజన్న సిరిసిల్ల జగిత్యాల పెద్దపల్లి జిల్లాలకు సంబంధించిన రాష్ట్ర సమితి సభ్యులు పోనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, బోయిని అశోక్,అందే స్వామి,కసిరెడ్డి సురేందర్ రెడ్డి,టేకుమల్ల సమ్మయ్య,గూడెం లక్ష్మి,ఏ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్నం లక్ష్మినారాయణ, సీపీఐ జిల్లా సమితి సభ్యులు పైడిపెల్లి రాజు,కిన్నెర మల్లవ్వ,నాగెల్లి లక్ష్మారెడ్డి,కటికరెడి బుచ్చన్న యాదవ్, కె.కనక రాజ్,బోయిని తిరుపతి,పంజాల శ్రీనివాస్,గిడిశెల తిరుపతి, ఇల్లందుల రాజయ్య,ముద్రకోల రాజయ్య,ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి నలువాల సదానందం,ఏ ఐ ఎస్ ఎఫ్ ,ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మచ్చ రమేష్,రామారపు వెంకటేష్,బోనగిరి మహేందర్,( బామండ్ల పెల్లి యుగేందర్,మహిళా నాయకురాలు అంజలి,పద్మ,భాగ్య లతో పాటు ప్రజాసంఘాల ,నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంబేద్కర్ కల సాకారానికి ఆర్ఎస్ఎస్ కృషి



సిరిసిల్ల ఏప్రిల్16(మనం న్యూస్ ) అంబేద్కర్ కలలు కన్న సమసమాజం కోసం ఆర్.ఎస్.ఎస్. కషి చేస్తోందని ఆర్.ఎస్. ఎస్ప్రాంత సహ కార్యనిర్వాహకులు ఉప్పలంచ మల్లికార్జున్ అన్నారు.సిరిసిల్ల పగ్గణంలోని కాలేజీ గ్రౌండ్ ఆవరణలో ఆర్ఎస్ఎస్ నిర్వహించిన సమరసత సంచలన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాఉప్పలంచ మల్లికార్జున్ హాజరయ్యారు.ఈ సందర్భంగా స్వయంసేవకులు సంఘ యూనిఫామ్ ధరించి పట్టణంలోని పలు ప్రాంతాల మీదుగా పథ సంచలన్ (రూట్ మార్చ్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ భారత దేశం అత్యంత ప్రాచీన సాంస్క ృతిక వారసత్వం కల్గిన దేశం అని, అనేక మంది మహాపురుషులు జన్మించారని తెలిపారు. ఆదిశంకరులు, రామానుజులు, బసవేశ్వరుని వంటి మహనీయులు సమానత్వం కోసం, జాతి ఏకత్మత కోసం కృషి చేశారని తెలిపారు.స్వేచ్ఛ సమానత్వం గురించి ఆలోచించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో మాననీయ జిల్లా సంఘ్ చాలక్ డా. రమణా చారి, సహ సంఘ్ చాలక్ ఎలగందుల సత్యనారాయణ ముఖ్య అతిథి పబ్బ నాగరాజు, జిల్లా కార్యవాహ కొండేటి బాలరాజు, దేవేంద్ర , గోనె భూమయ్య, రాజ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## భారత దేశం సాంకేతిక విప్లవాలకు నిలయం

### అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్ రెడ్డి

### అల్ఫోర్స్ యువశాస్త్రవేత్తలకు ఘన సన్మానం

కరీంనగర్, ఏప్రిల్16( మనంన్యూస్): భారత దేశం సాంకేతిక విప్లవాలకు నిలయమని , పలు అవిష్కరణలకు దిక్సూచి అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక నగరంలోని ప్రైవేట్ హోటల్‌లో అల్ఫోర్స్ పాఠశాలకు చెందిన వివిధ యువ శాస్త్రవేత్తలకు ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశం సాంకేతిక రంగంలో ఇతర దేశాలకంటే అగ్రగామిగా కొనసాగుతుండం శుభపరిణామమన్నారు. గత 10 సంవత్సరాలుగా భారతశాస్త్రవేత్తలు నిర్విరామంగా కృషి చేస్తూ నూతన ఒరవడిని సృష్టిస్తున్నారని , ఆదర్శంగా నిలవడం చాలా గొప్ప విషయమని తెలిపారు. మన దేశానికి వైభవాన్ని అందించిన సి.వి.రామన్ , డాఎ.పి.జె. అబ్దుల్ కలాం , ఆర్యభట్ట , జె.సి. బోస్ , స్వామినాథన్‌ల నుండి స్ఫూర్తి వారు చేసిన అవిష్కరణలు చాలా చారిత్రాత్మకమైనవని కొనియాడారు.జాతీయ స్థాయిలో11 మంది రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చే , అత్యుత్తమ శాస్త్రవేత్తల నుండి ప్రశంసలను పొందారని తెలిపారు.అనంతరం యం.పూజశ్రీ, కే. దేవ్ అశీశ్, వి. సంజీత రెడ్డి, , జి. లాస్యశ్రీ, యం. సాయి వీనిల్ ,డి. విష్ణుచరణ్ ,షర్మీల, శీజా రీఫాత్ , డి. శ్రీహష్, సజీనిన్, రొమైసా ఫాతిమా,యం. సాయిరేవంత్,యం.అగష్య అభినవ్ , శ్రీజ రెడ్డిలను సన్మానించి ప్రశంస పత్రాలతో పాటు పతకాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రామడుగు ఏప్రిల్ 16 ( మనం న్యూస్ )రామడుగు మండలం లోని గోపాల్‌రావుపేట గ్రామం లో ప్రగతి విద్యానికేతన్ ' లో 1997-98 సం. లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు స్థానిక ' శ్రీ ప్రగతి హై స్కూల్ ' లో పూర్వ విద్యార్థుల ఆత్మీయుల సమ్మేళనం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రగతి విద్యానికేతన్ ప్రధానోపాధ్యాయులు రాధ క్రిష్ణ,ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ,రమణ,సత్యానంద్ మరియు శ్రీ ప్రగతి హై స్కూల్ ప్రిన్సిపాల్ వెంకట నారాయణ పాల్గొన్నారు. కార్యక్రమం లో ముందుగా పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు కీ.శే. రామచంద్రం ,కీ.శే. మండవ నాగేశ్వర్ రావు కరోనా తో మరియు తోటి విద్యార్థులు కీ. శే. బొలిపెల్లి శ్రీనివాస్, కీ.శే. మక్కపెల్లి మల్లేశం లు అనారోగ్యం తో మరణించిన వారికి నివాళులు అర్పించారు. స్నేహితులు,స్నేహితురాళ్ళు చదువుకొన్న రోజుల నాటి జ్ఞాపకాల ను గుర్తు చేసుకున్నారు.చాలా సం.ల తర్వాత కలుసుకున్నందున పూర్వపు విద్యార్థులందరూ చాలా సంతోషం వ్యక్తం చేసుకున్నారు.గడిచిన కాలం లో తమ జీవితం లో ఎదురుకున్న ఒడిదుడుకులను నెమరు వేసుకున్నారు. పాఠశాల లో చదువుకున్న రోజుల్లో భవిష్యత్ గురించి వేసుకోవాలనుకున్న బాటలను ప్రస్తుతం చేరుకున్న గమ్యాన్ని అందరూ గుర్తు చేసుకున్నారు.

## బీజేపీ నాయకుల నిరసన



హుజూరాబాద్‌రూరల్, ఏప్రిల్ 16-మనం న్యూస్ : పట్టణంలోని అంబేద్కర్ చౌక్ సమీపంలో శనివారం బీజేపీ నాయకులు నిరసనకు దిగారు. చెల్పూర్ సర్పంచ్ నేరేళ్ల మహేందర్‌గౌడ్, వార్డు సభ్యులపై పోలీసులు అక్రమ కేసులను పెట్టడాన్ని నిరసిస్తూ నిరసన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మాట్లాడుతూ చెల్పూర్ సర్పంచ్, వార్డు మెంబర్‌పై పోలీసులు థర్డ్ గ్రిగ్రీ ప్రయోగించి శారీరకంగా హింసించిన సీఐని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు బీఆర్ఎస్ పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. అక్రమ కేసులు పెట్టడాన్ని పోలీసులు మానుకోవాలన్నారు. ఈ నిరసనలో మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభ, బీజేపీ జిల్లా అద్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా డా.భోగ శ్రావణి



జగిత్యాల, ఏప్రిల్ 16 (మనం న్యూస్)బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా జగిత్యాల కు చెందిన మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ డా.భోగ.శ్రావణి ని నియమించినట్లు ఆమె ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా బోగ.శ్రావణి మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం తో తనను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు బండి.సంజయ్ కి, సహకరించిన నిజామాబాద్ ఎంపీ దర్మపురి.అరవింద్ కి, చేరికల కమిటీ ఛైర్మన్ ఈటెల.రాజేందర్ కి,జిల్లా అధ్యక్షులు పైడిపల్లిసత్యానారాయణరావు లకు కృతజ్ఞతలు తెలిపారు,రానున్న రోజుల్లో బీజేపీ పార్టీ ని జగిత్యాల జిల్లా లో మరింత పటిష్టంచేసి మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియచేస్తూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.

# వృద్ధుని నేత్రాలు దానం చేసిన కుటుంబం

### మరణంలోని పరోపకారం..!

### నేత్రాలు సేకరించిన సదాశయ ఫౌండేషన్

రామగిరి,ఏప్రిల్ 16 మనం న్యూస్ ః పెద్దపల్లి జిల్లా మండలంలోని కల్వచర్ల గ్రామంలో కేశెట్టి వెంకటరమణయ్య(85) అనే వృద్ధుడు ఆదివారం ఇంట్లో మృతి చెందాడు.ఆయన నేత్రాలను దానం చేయడానికి కుటుంబ సభ్యులు ముందుకురాగా,సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి,సింగరేణి ఆర్జీ-3 ఎస్ఎమ్ఎస్ ప్లాంట్ ఆఫీసర్ నూక రమేష్ ఆధ్వర్యంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి కెఎస్.వాసు,టెక్నీషియన్ ఆరిఫ్ ద్వారా నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా కల్వచర్ల సర్పంచ్ గంటా పద్మ,కమాన్‌పూర్ మాజీ జడ్పిటిసి గంటా వెంకటరమణారెడ్డి,సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి నూక రమేష్ మాట్లాడారు. మరో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించడానికి,కుటుంబ సభ్యులు తండ్రిని కోల్పోయిన దుఃఖంలో కూడా నేత్రాలను దానం చేయడానికి ముందుకకు రావడం హర్షణీయమన్నారు. సేకరించిన నేత్రాలను హైదరాబాద్ లోని వాసన్ ఐ బ్యాంక్ కు తరలిస్తున్నట్లు తెలిపారు. దానం అనంతరం నేత్రదాతకు నివాళులర్పించారు. నేత్రదాత కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ అధ్యక్ష,కార్యదర్శులు టి.శ్రవణ్ కుమార్,లింగమూర్తి, భీష్మాచారి,కే



ఎస్ వాసు అభినిందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంట పద్మ,ఎంపీటీ2సీ కొట్టే సందీప్, దొంతుల సురేష్,గంట రాజిరెడ్డి,కేశెట్టి శ్రీనివాస్,బుస మల్లయ్య,ఒడిదల శ్రీనివాస్,దొడ్ల శ్రీనివాస్,గుండా శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.




## అగ్నిప్రమాదాలు సంభవించకుండా

### తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

### పెద్దపల్లి అగ్నిమాపక అధికారి శ్రీనివాస్



పెద్దపల్లి, ఏప్రిల్16(మనంప్రతినిధి)అఖిల భారత అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని శ్రీకృష్ణ ఆసుపత్రిలో అగ్నిప్రమాదాలు సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్నిప్రమాదం సంభవించినచో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆసుపత్రి సిబ్బందికి పెద్దపల్లి అగ్నిమాపక అధికారి దేవనంది శ్రీనివాస్ అవగాహన కల్పించారు. వారోత్సవాలలో భాగంగా ఆసుపత్రి సిబ్బందికి అవగాహన కల్పించుటకు వాల్‌ఫోస్టర్ కరపత్రాలను పంపిణీ చేశారు. అగ్నిమాపక సాధనతో డేమే నిర్వహించి చైతన్య పర్చామని అగ్నిమాపక అధికారి దేవనంది శ్రీనివాస్ తెలిపారు. ఈకార్యక్రమంలో అదనపు ప్రధాన అగ్నిమాపకుడు పి మహేందర్ రెడ్డి, వాహన చోదకుడు చంద్రయ్య , పి.మనోహర్, పి.నరేందర్, ఆసుపత్రి డాక్టర్ క్రిష్ణారెడ్డి, డా.అషీష్, ఆసుపత్రి డైరెక్టర్ చాడ అశోక్ రెడ్డి,లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచితకుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సుంకే రవి శంకర్



రామడుగు ఏప్రిల్ 16 (మనం న్యూస్ )రైజింగ్ సన్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మాధురి టైలర్స్ మరియు వి ఫర్ నీడి ఫౌండేషన్,పంజాల ప్రమీల జగన్మోహన్ గౌడ్, సర్పంచ్ -రామడుగు, జెట్టి పెల్లి రేణుక అనిల్, 13వ వార్డు సభ్యులు సహకారంతో విన్నర్స్ స్కూల్లో టైలరింగ్ పైన మహిళల కు 30 రోజుల ఉచిత శిక్షణ కార్యక్రమాన్నిఆదివారం శాసన సభ్యులు సుంకే రవి శంకర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టైలరింగ్ ద్వారా మహిళల చక్కని స్వయం ఉపాధి లభిస్తుందని తద్వారా వారికి ఆత్మ గౌరవం పొందుతారని అదేవిదంగా ప్రతి ఒక్కరు ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంజాల ప్రమీల జగన్మోహన్ గౌడ్ ఎఎంసి ఛైర్మెన్ మామిడి తిరుపతి, వైఎస్ ఛైర్మెన్ చడా ప్రభాకర్ రెడ్డి,జిల్లా యువజన అవార్డు గ్రహీత గజ్జెల అశోక్, అధ్యక్షులు, రైజింగ్ సన్ యూత్ క్లబ్,జెట్టిపెల్లి అనిల్,చొప్పదండి నియోజక వర్గ అధ్యక్షులు తెలంగాణ అంబెద్కర్ సంఘం, వార్డు సభ్యులు ఎండి మొయిజ్, ప్రజా ప్రతినిధులు బూత్కురి సురేష్, టైలరింగ్ మాస్టర్ ట్రైనర్ మాధవి గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ మౌళికి దళిత రత్న అవార్డు



చిగురుమామిడి, ఏప్రిల్ 16-మనం న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని వివిధ రంగాల్లో ప్రజా సేవ కార్యక్రమాలు నిర్వహించిన వారికి దళిత రత్న బిరుదును అందజేస్తున్న క్రమంలో మండల కేంద్రానికి చెందిన బలుమల్ల రాజమౌళిని బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడిన సేవలను గుర్తించి దళిత రత్న అవార్డుకు ఎంపికయ్యారు.ఈ మేరకు సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా రాజమౌళి అవార్డును అందుకున్నారు. ఈ అవార్డుకు సహకరించిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్, జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్, రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉదండపురం సత్యనారాయణ, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆ్యటరి వెంకటస్వామి, ఉపాద్యక్షులురాసిరి మల్లిఖార్జున్, దార సత్యం, సిద్దిపేట జిల్లా అద్యక్షులు వెన్న రాజులకు కృతజ్ఞతలు తెలిపారు.